# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



అనకాపల్లి జిల్లా,పాయకరావుపేట,మే 20 : జూనియర్ ఎన్టీఆర్ 43వ జన్మదిన వేడుకలను నందమూరి కల్చరల్ యూత్ గౌరవ అధ్యక్షులు చింతకాయల రాంబాబు ఆధ్వర్యంలో పాయకరావుపేట అన్న క్యాంటీన్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షులు చెంచులపు పద్దు, జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ హాజరై కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు.

అనంతరం పాయకరావుపేట అన్న క్యాంటీన్ ద్వారా ప్రజలకు ప్రతిరోజూ రూ.5కే ఉదయం టిఫిన్ 300 మందికి, మధ్యాహ్నం భోజనం 600 మందికి అందిస్తున్న విషయం తెలిసిందే. జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా నందమూరి కల్చరల్ యూత్ ఆధ్వర్యంలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనాన్ని ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో నందమూరి కల్చరల్ యూత్ అధ్యక్షులు విశ్వనాథం శ్రీను, గదులు అచ్చిబాబు, బత్తిన గోవిందరావు, శ్రీరంగ వరహాలు, మేడిశెట్టి వరహాలు, జూ రెడ్డి ప్రసాదుతో పాటు ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దబ్బంద టిడ్కో కాలనీ సందర్శించిన గంటా



ఆనందపురం, మే 20: ఆనందపురం మండలం దబ్బంద గ్రామంలో నిర్మించిన టిడ్కో గృహాలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం సందర్శించారు. కాలనీ ప్రజల సమస్యలను ఆయన అడిగి తీసుకున్నారు. టిడ్కో కాలనీలో 1,920 యూనిట్లు ఉండగా.. సరైన సౌకర్యాలు లేకపోవడంతో కేవలం 10- 15 శాతం మంది నివాసముంటున్నారని వారు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ప్రధానమంత్రి ఆవాస యోజన కింద సబ్సిడీ ధరకు లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను కేటాయించారు. బ్యాంకులకు ఈ.ఎం.ఐ.లు కట్టలేక, కనీస వసతులు లేని దబ్బంద టిడ్కో ఇళ్లల్లో ఉండలేక అనేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తూ.. బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలు రద్దు చేయాలని కోరారు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, పార్కు, ఆరోగ్య కేంద్రం, రేషన్ డిపో, ప్రజా రవాణా వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాత్రి వేళ్లలో వీధి దీపాలు వెలగకపోవడం వల్ల మహిళలకు రక్షణ కరువవుతోందని, చెత్తా చెదారం పేరుకుపోవడంతో విష సర్పాలు ఇళ్లలోకి వస్తున్నాయన్నారు. అలాగే స్మశాన వాటిక నిర్మించాలని విన్నవించారు. త్వరలో జరిగే జీవీఎంసీ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ సమావేశంలో టిడ్కో కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన గురించి చర్చించి, పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని గంటా హామీ ఇచ్చారు. అంతకుముందు కాలనీలో టీడీపీ జెండాను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనుబాబు, డిప్యూటీ ఎంపీడీఓ సత్యనారాయణ, టిడ్కో ఎస్.ఈ. రామిరెడ్డి, ఈఈ సుధాకర్, డీఈ రాజేష్, ఏఈ అనూష, సి.ఎల్.టి.సి. దేముడు బాబు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, నమ్మి. శ్రీరామ్ తాత్రాజు అప్పారావు, గండ్రెడ్డి సోమినాయుడు, లొడగల వెంకట్రావు, బలిరెడ్డి మల్లికార్జునరావు, మదపాటి శ్రీను, గండ్రెడ్డి రమేష్, పాల్గొన్నారు.

# నేడు రాపూరులో డైల్ యువర్ డి.యం.



నెల్లూరు జిల్లా రాపూరు(బిఎన్ఎస్):-నేడు అనగా 21-05-2026వతేది రాపూరు డిపో నందు ప్రయాణికుల సౌకర్యార్థం కోసం ఉదయం 11:00గంటల నుంచి12:00గంటల వరకు "డైల్ యువర్ డి.యం." ప్రోగ్రామ్ నిర్వహించబడును అని ఈ ప్రోగ్రామ్ నందు ప్రయాణికులు 9959225651 నెంబర్ కు ఫోన్ చేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు సూచనలు, సలహాలు ఇవ్వాలని డిపో మేనేజర్ వై.అనీల్ ప్రకటనలో తెలిపారు.

# ఓటర్ జాబితా పట్ల అప్రమత్తం



నల్లగొండ జిల్లా : ఎలాంటి తప్పులు లేని, అత్యంత పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే జిల్లా యంత్రాంగం మరియు రాజకీయ పార్టీల ముఖ్య లక్ష్యం కావాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ...... భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జిల్లా యంత్రాంగం అత్యంత పారదర్శకంగా, ఖచ్చితమైన విచారణతో బాధ్యతాయుతంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.. ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించి, ప్రజాస్వామ్య బలోపేతం చేయడంలో భాగస్వాములు కావాలని, అధికారులతో రాజకీయ నాయకులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం జూన్ 15నుండి ప్రారంభం అవుతుందని, జూన్ 25 నుండి జూలై 24వ తేదీ వరకు బిఎల్ఓలచే ఇంటింటికీ వెళ్లి సమగ్ర విచారణ జరిపి జూలై 31న ఓటర్ల ముసాయిదా (డ్రాఫ్ట్) జాబితా ప్రచురణ చేస్తామన్నారు., జూలై 31 నుండి ఆగస్టు 30వ తేదీ వరకు ముసాయిదాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లు స్వీకరించి సెప్టెంబర్, 28 వరకు అభ్యంతరముల పరిష్కారం చేసి అక్టోబర్, 1న ఓటర్ల తుది జాబితా అధికారిక ప్రచురణ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు..

# కలెక్టరేట్ వద్ద మెడికల్ షాప్ వర్తక సంఘంల నిరసన




అమలాపురం (బిఎన్ఎస్) మే 20 : దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ జరుగుతున్న సందర్భంగా కోనసీమ జిల్లా డ్రగ్స్ ట్రేడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎస్ వి ఎస్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఆన్లైన్ ఫార్మసీలు రద్దు చేయాలని నకిలీ మందులు అమ్ముతూ అనైతిక డిస్కౌంట్ విధానం జి ఎస్ ఆర్ 220, 817 రద్దు చేయాలని, వినతిపత్రం కలెక్టర్ కి అందించామని తెలియజేశారు.

# మూలప్ప గొలుసు కట్టు చెరువుకు మహర్దశ

## మూలప్ప చెరువు ప్రగతికి ప్రతిరూపం..... పునరుద్ధరణ



అనకాపల్లి మే 20 గౌ: భారత ప్రధానమంత్రి ప్రోత్సాహం తో మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యుల ఆదేశాలులతో రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న 'జలధార – జల హారతి' కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం మండలంలోని చెట్టుపల్లి గ్రామంలో మూలప్ప గొలుసు కట్టు చెరువు సరికొత్త రూపురేఖలను సంతరించుకుంటోంది. దశాబ్దాలుగా పూడికతో నిండిన ఈ గొలుసు కట్టు చెరువు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ప్రణాళిక ప్రకారము జలవనరుల శాఖ వారి సౌలభ్యం తో పునరుద్ధరించడం ద్వారా ఈ ప్రాంత రైతాంగం మరియు జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

ప్రధాన అభివృద్ధి పనులు: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ గొలుసు కట్టు చెరువు

'జలధార' పథకం లో ఈ పనులు కొనసాగుతున్నాయి చెరువు1000 మీటర్లు పొడవునా పనులు చేపడుతున్నారు ఈ పనులు కేవలం పూడికతీతకే పరిమితం కాకుండా, సమగ్ర అభివృద్ధి దిశగా సాగుతున్నాయి:

సామర్థ్యం పెంపు: సుమారు 3000 క్యూబిక్ మీటర్ల పూడికను తొలగించడం ద్వారా 300 మంది కి జీవనోపాధి కల్పిస్తూ చెరువు నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరగనుంది.

బలమైన కట్టలు: 'జల హారతి' కార్యక్రమంలో భాగంగా 750 వంటకాలువలు చెరువు గట్లను పటిష్టం చేసి, రాబోయే వర్షాకాలంలో ఎటువంటి గండ్లు పడకుండా రక్షణ చర్యలు చేపట్టారు.

పర్యావరణ సుందరీకరణ: చెరువు గట్టు గట్లు పునరుద్ధరణ వంటి పనులు 750 పంట కాలువలు మరమ్మత్తులు చేపట్టడం అయినది.

ఊతం: ఈ చెరువు కింద ఉన్న సుమారు 22 ఎకరాల ఆయకట్టుకు ఇకపై సాగునీటికి ఢోకా ఉండదు.750 పంట కాలువలు రిపేరు వరి రైతులకు ఇది సంజీవనిలా మారనుంది.

భూగర్భ జలాల పెంపు: చెరువులో నీరు నిల్వ ఉండటం వల్ల చుట్టుపక్కల బోరుబావుల్లో నీటి మట్టం పెరిగి, వేసవిలో కూడా తాగునీటి ఎద్దడి తలెత్తదు.

# అభినయ దర్శన్ దాడి ఘటనలో సంచలన ట్విస్ట్

## ముందస్తు కుట్రతోనే దాడి నాటకం

## ఐదుగురిపై కేసు నమోదు చేసిన అల్లూరి జిల్లా పోలీసులు




పాడేరు అల్లూరి జిల్లా :-అల్లూరి జిల్లా జీకే వీధి మండలం నేరూతోటపాలెం పరిధిలో ఇటీవల జరిగిన అభినయ దర్శన్ దాడి ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయని జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ వెల్లడించారు. పాడేరు ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఘటన ముందస్తు ప్రణాళిక ప్రకారమే జరిగిందని తెలిపారు.అభినయ దర్శన్ అనే వ్యక్తి పాస్టర్ కాదని, గతంలో కొన్ని సినిమాల్లో నటించాడని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజల్లో గుర్తింపు, రాజకీయ ప్రచారం పొందేందుకు ఉద్దేశపూర్వకంగా దాడి చేయించుకున్నట్లు దర్యాప్తులో బయటపడిందన్నారు. నెట్‌వర్క్ పనిచేయని ప్రాంతానికి పర్యటనకు వచ్చి, తనపై దాడి చేయాలని కొందరిని ప్రేరేపించినట్లు పోలీసులు గుర్తించినట్టు తెలిపారు.ఈ ఘటనను వీడియోల రూపంలో సోషల్ మీడియా, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వేదికల ద్వారా వైరల్ చేసి ప్రజల్లో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు వెల్లడించారు. విచారణలో భాగంగా ఫోన్‌పే లావాదేవీల వివరాలను కూడా సేకరించినట్లు చెప్పారు.ఈ ఘటనలో మత విద్వేషాలు రెచ్చగొట్టడం, ప్రజల్లో ఉద్రిక్తతలు సృష్టించడం లక్ష్యంగా కుట్ర పన్నినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈగూడెం కొత్తవీధి పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం.25/2026 కింద భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)లోని 189(3), 196(2), 299, 302, 353(1) సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.ప్రధాన కుట్రదారులుగా దారా అభినయ దర్శన్, బిల్లా కిరణ్ అలియాస్ కిరణ్ జార్జ్, కె. బెంహోర్, భాను ప్రసాద్ పేర్లు నమోదు చేశారు. అలాగే దాడిలో పాల్గొన్న వారిగా తంగుల వసంత్ కుమార్, కుమడ ప్రేమ్‌కుమార్, తంగుల సత్యరాజు, కిండంగి ఇంద్రకుమార్ పేర్లు వెల్లడించారు.ఈ ఘటనలో మరికొంతమంది పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగుతోందని, ఆర్థిక సహాయం అందించిన వారి వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రాపూరులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



నెల్లూరు జిల్లా రాపూరు(బిఎన్ఎస్):- నెల్లూరు జిల్లా రాపూరు పట్టణంలో గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యం కావడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పట్టణంలోని కొయ్యల మిల్లు ఎదురుగా, కోటూరుపాడు వెళ్లే మార్గంలో ఉన్న పాత గిరిజన హాస్టల్ భవనంలో ఈ ఘటన వెలుగుచూసింది. గత కొంతకాలంగా మూసి ఉన్న పాత గిరిజన హాస్టల్ భవనం నుండి బుధవారం తీవ్రమైన దుర్వాసన రావడాన్ని స్థానికులు గమనించారు. లోపలికి వెళ్లి చూడగా.. అక్కడ ఓ వ్యక్తి మృతదేహం కనిపించింది. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి, పురుగులు పట్టి ఉండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. వెంటనే ఈ విషయమై రాపూరు పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే రాపూరు ఎస్ఐ జే. తిరుమల రావు తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహం ఉన్న తీరును, పరిసరాలను నిశితంగా పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతి చెందిన వ్యక్తి ఎవరు? ఏ ప్రాంతానికి చెందినవాడు? ఇక్కడికి ఎలా వచ్చాడు? అసలు మరణానికి గల కారణాలు ఏమిటి? అనే పలు కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తిరుమల రావు తెలిపారు.

# గోనుపల్లి గ్రామంలో పల్లె వీక్షణ

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్వయంగా పరిశీలించనున్న కలెక్టర్ హిమాన్షు శుక్ల



నెల్లూరు జిల్లా కలెక్టరేట్ (బిఎన్ఎస్): -ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వినూత్నంగా చేపట్టిన "పల్లె వీక్షణ" కార్యక్రమం నేడు అనగా (గురువారం) రాపూరు మండలం గోనుపల్లి గ్రామంలో నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గోనుపల్లి గ్రామంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించనున్నారు.

ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను కలెక్టర్ పరిశీలిస్తారు. స్వచ్ఛ పల్లె కేంద్రం (SWPC షెడ్) సందర్శన, అంగన్‌వాడీ కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు సేవ కేంద్రం సందర్శించి ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరాతీస్తారు. చెత్త సేకరణపై గృహాల వద్ద ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటారు. జల్జీవన్ మిషన్ ఓహెచ్ఆర్ ట్యాంక్ ను పరిశీలిస్తారు.ఈ పర్యటనలో భాగంగా గ్రామ ప్రజలతో కలెక్టర్ నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, ఫిర్యాదులను స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు.

# ఆలమూరులో ఘనంగా ముగిసిన క్రికెట్ ప్రీమియర్ లీగ్




ఆలమూరు(బిఎన్ఎస్ )మే 20: కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు గ్రామయువత ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ఘన విజయంతో ముగిసింది. గత నెల రోజులుగా ఉత్సాహభరితంగా కొనసాగిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 30 జట్లు పాల్గొని ప్రేక్షకులను అలరించాయి... ఫైనల్ మ్యాచ్‌లో దాక్షారము జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి ముమ్మిడివరం జట్టుపై విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది.విజేత జట్టుకు రూ.50,000 నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు రూ.25,000 ప్రైజ్ మనీ అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను అభినందించారు.ఈ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించడంలో ఆలమూరు గ్రామ పెద్దలు అందించిన సహకారం అమూల్యమని నిర్వాహకులు తెలిపారు. గ్రామ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు పెద్దలు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారని వారు పేర్కొన్నారు. జాతీయ అవార్డు గ్రహీత,ఆంధ్ర రాష్ట్ర ఐక్య నాడు కాపు సంఘం ట్రెజరర్,కొనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్ష్యులు,సేవా ప్రతులు,ప్రముఖ పారిశ్రామిక వేత్త డాక్టర్ చల్లా ప్రభాకరావు ముఖ్య అతిధిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. అనంతరం నిర్వహకులు వారి సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. కరాటే, కుంపు వంటి మార్షల్ ఆర్ట్స్‌తో పాటు వివిధ క్రీడలను ప్రోత్సహించడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని, యువతకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో చల్లా ప్రభాకరావు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. గ్రామ అభివృద్ధి, యువత ప్రోత్సాహం, క్రీడల అభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న ఆసక్తి అందరికీ ఆదర్శమని తెలిపారు.టోర్నమెంట్ ముగింపు సందర్భంగా పాల్గొన్న అన్ని జట్లకు, సహకరించిన గ్రామ పెద్దలకు, ప్రేక్షకులకు మరియు నిర్వాహక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# అంబరాన్నంటిన గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

రాజమహేంద్రవరం,(బిఎన్ఎస్)మే 20 :సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాజమహేంద్రవరంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. ముందుగా అప్సర థియేటర్ వద్ద కేక్ కట్ చేసి ఎన్టీయర్ జన్మదిన పండగ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సినిమా థియేటర్లో నెక్ట్స్ సీఎం జూనియర్ ఎన్టీఆర్ అంటూ జండాలు పట్టుకొని చిందులు వేశారు. జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా అప్సర థియేటర్లో ఊసరవెల్లి సినిమా సెకండ్ రిలీజ్ చేశారు. జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు థియేటర్ ముందు కాసేపు సందడి చేశారు. నెక్ట్స్ సీఎం జూనియర్ ఎన్టీఆర్ అంటూ జండాలు, ఫోటో బ్యానర్స్ పట్టుకొని థియేటర్లో స్క్రీన్ ముందు చిందులు వేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు గొర్రెల రమణ మాట్లాడుతూ తమ అభిమాని జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజంటే తమకు పండుగ రోజని తెలిపారు. జిల్లా అధ్యక్షులు కడియం శివనాయుడు మాట్లాడుతూ మనం చేసే చిన్న సహాయమైనా వంద మంది కలిస్తే పెద్ద సహాయంగా మారుతుందని తెలిపారు.

# జన గణన పై జిల్లా కలెక్టర్ సమీక్ష



అనకాపల్లి మే 20 : నిర్ణయించిన గడువు లోగా జిల్లాలో సెన్సస్ హౌస్ లిస్టింగ్ సెన్సస్ ఎన్యూమరేషన్ -2027 ప్రక్రియ 100 % పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి విజయ క్రిష్ణన్ ను జాయింట్ డైరెక్టర్ అఫ్ సెన్సస్ డిపార్ట్మెంట్ దయ సాగర్ మరియు జిల్లా సెన్సస్ ఇంచార్జి జోషిని బుధవారం ఉదయం కలెక్టర్ చాంబర్లో కలిశారు. ఇందులో భాగంగా జిల్లాకు సంబంధించి ఇండ్ల గణన 80% పూర్తి అయినదని, నిర్దేశించిన సమయానికి (తేదీ 30-05-2026) నాటికీ సెన్సస్ హౌసెలిస్టింగ్ సెన్సస్ ఎన్యూమరేషన్ -2027 ప్రక్రియ 100 % పూర్తి అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ గుర్తింపు నెంబర్ ల ద్వారా ఇనుమేర్తషన్ ప్రక్రియ పెండింగ్ ఉందని అదేవిధంగా రేపటి నుండి 25-06-2026 వరకూ ఇన్స్టిట్యూషనల్ హౌసెస్ స్పెషల్ సర్వే చేపట్టడం జరుగుతుందని, మరియు 26-05-2026 నుండి 30-05-2026 వరకూ డోర్ లాక్డ్ హౌసెస్ అండ్ ఖాళీగా యున్న గృహాల సర్వే స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని, ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ దయాసాగర్ జిల్లా కలెక్టరు కు వివరించారు.

ఈ కార్యక్రమం లో కోఆర్డినేషన్ సెక్షన్ పర్యవేక్షకులు SSVS నాయుడు (వాసు) మరియు సిబ్బంది పాల్గొన్నారు.

